# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,

తేది : 21 మే, 2019

**శ్రీయుత ప్రధాన ఎన్నికల అధికారి గారికి,**
**ఎలక్షన్ కమిషన్,**
**అమరావతి.**

**సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి.మధు ప్రధాన ఎన్నికల అధికారి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము. – జె.ప్రభాకర్**

**ఆర్యా!**

**విషయం : కేసులు ఉన్నాయనే పేరుతో కౌంటింగ్ ఏజెంట్లుగా తిరస్కరించుట – సరైంది కాదు అనుమతించాలని కోరుతూ .....**

ఏప్రిల్ 11వ తేదీన జరిగిన శాసన సభ మరియు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ ఈ నెల 23వ తారీఖున జరుగుతున్నది. మా పార్టీ తరపున కౌంటింగ్ ఏజెంట్లుగా పేర్లు పంపబడిన వారిని కేసులు ఉన్నాయనే పేరుతో వివిధ నియోజకవర్గాల్లో (ఉదా : విజయవాడ సెంట్రల్, విశాఖ జిల్లా అరకు) రిటర్నింగ్ అధికారులు తిరస్కరిస్తున్నారు. ఇది అసమంజసం. ఏమాత్రం సమర్ధనీయం కాదు. ప్రజా ఉద్యమాల సందర్భంగా రకరకాల కేసులు పెట్టబడినాయి. అవి తీవ్రమైన నేరాలు కూడా కావు. నేరాలుగా రుజువు కాబడినవీ కావు. నేరాలు చేసి కేసులు ఉన్నవారే అభ్యర్ధులుగా ఉండేందుకు అవకాశం ఉన్న పరిస్థితులలో ప్రజా ఉద్యమాల సందర్భంగా పెట్టిన కేసులు ఉన్నవారిని కౌంటింగ్ ఏజెంట్లుగా తిరస్కరించడం అన్యాయం. దీనివలన తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి.

కావున తక్షణమే కేసులతో నిమిత్తం లేకుండా కౌంటింగ్ ఏజెంట్లను అనుమతించాలని కోరుతున్నాను. ఈమేరకు రిటర్నింగ్ అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సమయం తక్కువగా ఉన్నందున మీరు వెంటనే స్పందించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పేనుమల్లి/మధు)**
రాష్ట్ర కార్యదర్శి